పత్రికాప్రకటన                                        కాకినాడ, మార్చి 3, 2018.

జిల్లాలోని ప్రభుత్వాసుపత్రులలోని వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలన ఎటువంటి మాతా, శిశు మరణాలు సంభవించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున వైద్యాధికారులను ఆదేశించారు.

శనివారంనాడు కలెక్టరేట్ కోర్టు హాలులో మాతా , శిశు మరణాల పై ఏర్పాటు చేసిన మెటర్నిటీ డెత్ రివ్యూ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మల్లిఖార్జున జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రాధమికఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా గత సంవత్సరం సంభవించిన మరణాల పై సమీక్ష చేస్తూ జిల్లాలో గత సంవత్సరం జూలై నెలలో జిల్లాలో ఎనిమిది మెటర్నిటీ డెత్‌లు జరిగాయని, ఆగష్టు నెలలో నాలుగు, సెప్టెంబర్ నెలలో ఎనిమిది మెటర్నిటీ డెత్‌లు సంభవించాయని, ఈ మరణాలకు సంబంధించిన కారణాలను ప్రతీ కేసు వారీగా ఆయా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి సమీక్ష చేశారు. ఈ సమీక్షలో అధిక సంఖ్యలో మాతా మరణాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలనంతరం వివిధ అనారోగ్య కారణాల వలన ప్రైవేటు ఆసుపత్రులు, ఇతర ఆసుపత్రులకు తరలించడం వలన అలాగే అక్కడ చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు గర్భిణీ స్త్రీలకు ప్రసవించే తేదీ వరకు ప్రత్యక వైద్య సహకారం అందించాలని, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు వారిని ప్రభుత్వాసుపత్రులలో ప్రసవించేలా చూసే బాధ్యత వారి పై ఉందని తెలిపారు. అధిక మరణాలు రక్త హీనత వలన సంభవిస్తున్నాయని, అలాగే సక్రమంగా వారు మందులు , పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ,ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని బ్లడ్ బ్యాంకులలో అవసరమగు రక్తాన్ని వెంటనే సరఫరా చేసేలా సిద్ధం చేసుకోవాలని, అలాగే ప్రైయివేటు బ్లడ్ బ్యాంకుల నుండి బ్లడ్ తీసుకుని, ఉపయోగించాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రులలో ప్రసవించడానికి చేరే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్యం అందించి వారు ప్రసవించిన తరువాత మరో మూడు రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉంచి తల్లీబిడ్డ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని,అలాగే హైరిస్క్‌ఉన్నట్లు గుర్తించిన వారికి ముందుగానే ప్రత్యేక వైద్యం అందించాలని సూచించారు. గర్భిణీలకు చంద్రన్న బీమా పథకంలోఇన్సూరెన్స్ చేయించాలన్నారు. మెటర్నిటీ డెత్‌ల వల్ల చనిపోయిన కుటుంబాలకు, వారి పిల్లలకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని సూచించారు. ప్రైయివేటు స్కానింగ్ సెంటర్లలో వసూలు చేస్తున్న రేట్లకు సంబంధించిన ధరల పట్టిక ఆయా సెంటర్ల బయట బోర్డులను ఏర్పాటు చేయాలని, ఈ మేరకు జిల్లా వైద్య శాఖాధికారి స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో ప్రతీ నెలా మెటర్నల్ డెత్ ఆడిట్ నిర్వహించి, సమీక్ష చేయాలని , ఈ మేరకు వైద్యాధికారులకు అవసరమగు ఆదేశాలు జారీ చేయాలని ఆసుపత్రి సూపరింటెండ్ రమేష్ కిషోర్‌ను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్యం అందించడానికి అవసరమగు పరికరాలు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధుల నుండి కొనుగోలు చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.ఎం.చెంచయ్య, డిసిహెచ్ఎస్ డా. రమేష్ కిషోర్,అదనపు డిఎంహెచ్ఓలు డా.ఎం.పవన్‌కుమార్, కోమలి, కాకినాడ ప్రభుత్వాసుపత్రి ఆర్ఎంఒ టిఎస్ఆర్ మూర్తి, గైనకాలజిస్ట్ డా.లావణ్య కుమారి, డా. విష్ణువర్ధిని, డా.కేశవ ప్రసాద్, వివిధ పిహెచ్‌సీల వైద్యాధికారులు, వైద్యులు,ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )